నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సోమవారం13
మే 2024
పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు

# నేడే పోలింగ్..... ఆసక్తిగా ఓటర్లు

**-పోలింగ్ శాతం పై కృషి**

**-450 సమస్యత్మక గ్రామాలు**


**-తరలి వస్తున్న ఓటర్లు.**

**-టెన్షన్ లో పార్టీ లు**

**నెల్లూరు ప్రతినిధి, మూరంరెడ్డి సుబ్బారెడ్డి (మేజర్ న్యూస్ ).**

**పోలింగ్ శాతం గణనీయం గా పెంచి మంచి పేరు తెచ్చుకోవాలనే ఉద్దేశ్యం తో అధికారులు కృషి చేస్తుంటే, తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని యువత తండోపా తండాలుగా వస్తుండడం తో రాజకీయ నేతలు తమ భవిష్యత్ ఎలా ఉంటుందోనని టెన్షన్ పడుతున్న ఎన్నికల పండుగ నేడు వచ్చింది.**

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నేడు ఉదయం ఏడు గంటలు నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు కొనసాగుతుంది. ఆరు గంటలకు పోలింగ్ కేంద్రం లో ఉన్న ఓటర్లు అందరికి స్లిప్ లు ఇచ్చి వారి తో ఓట్లు వేయిస్తారు. జిల్లా వ్యాప్తంగా 20,61,822 మంది ఓటర్లు తమ ఓటు హక్కును



వినియోగించుకుంటారు. వీరిలో 10,08,792 మంది పురుషులు,10,52, 819 మంది స్త్రీలు,211మంది ట్రాన్స్ జెండర్ లు ఉన్నారు. వీరు ఓటు వినియోగించుకునేందుకు జిల్లా వ్యాప్తంగా 2470 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

**పోలింగ్ శాతం పెంపు పై కృషి......**

జిల్లా లో పోలింగ్ శాతం పెంపు కోసం అధికారులు తీవ్రంగా కృషి చేస్తున్నారు. ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు ను వినియోగించుకోవాలని ముమ్మరంగా ప్రచారం చేయించారు. స్వయంగా జిల్లా ఎన్నికల అధికారి (కలెక్టర్ )ప్రతి ఓటరు తన ఓటు ను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

**450 సమస్యత్మక గ్రామలు.......**

జిల్లా లో సమస్యత్మాకం గా ఉన్నా 450 గ్రామాలను అధికారులు గుర్తించారు. ఇక్కడ గొడవలు జరగకుండా పోలీస్ బందోబస్తూ పెంచడం తో పాటు కొన్ని చోట్ల వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు కూడా చేశారు. ఈ గ్రామాలలో గత ఎన్నికల్లో జరిగిన సంఘటనలు తెలుసుకుంటూ మరల ఆ సంఘటనలు పునరావృతం కాకుండా ఏర్పాట్లు చేశారు.

**తరలి వస్తున్న యువత..........**

తమ ఓటును వినియోగించుకునేందుకు ఇతర రాష్ట్రాలు, దేశాలు నుంచి యువత భారీగా తరలి వచ్చింది. గత ఎన్నికల్లో ఓటు వేసేందుకు పెద్దగా ఆసక్తి చూపని బయట ప్రాంతాలలో ఉన్నా యువత ఈ సారి ఈ ఎన్నికలలో ఓటు వేయాలని దృఢ సంకల్పం తో వచ్చారు. హైదరాబాద్,బెంగుళూరు, చెన్నై, నగరాలు నుంచి యువత పెద్ద ఎత్తున రావడం తో గ్రామాలలో సందడి వాతావరణం నెలకొంది.

**టెన్షన్ లో పార్టీ లు........**

ఎన్నికల్లో ప్రజలు ఎవరికీ ఓటు వేస్తారో తెలియక అన్నీ రాజకీయ పార్టీ లు టెన్షన్ లో ఉన్నాయి. యువత భారీగా తరలి రావడం తో అభ్యర్థులలో టెన్షన్ మరింతా పెంచింది. తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీ ల కూటమి అభ్యర్థులు తమకు యువత ఓట్లు పడుతాయని ఆనందం గా చెబుతున్నారు. జగన్ పై ప్రేమ తోనే యువత భారీగా వస్తుందని ఆ ఓట్లు తమకే వస్తాయని వైస్సార్సీపీ అభ్యర్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. భారత్ జాడో యాత్ర తో యువత లో వచ్చిన ఉత్సహం తోనే వారు వస్తున్నారని తమకే ఆ ఓట్లు వస్తాయని కాంగ్రెస్ పార్టీ భావిస్తుంది. పైకి ఎన్ని గంభీర ప్రకటనలు చేస్తున్న యువత యువత ఎవ్వరి కొంప ముంచుతుందోనని అన్నీ పార్టీ లు భయపడుతున్నాయి.

## నేడే సార్వత్రిక ఎన్నికల పోలింగ్

**-పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న సిబ్బంది**

**-సజావుగా పోలింగ్ నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు**

**జిల్లా ఎన్నికల అధికారి హరి నారాయణన్**

**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్ )**2024 సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌కు పటిష్ట ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్ పేర్కొన్నారు. సోమవారం జిల్లావ్యాప్తంగా పోలింగ్ ప్రక్రియ జరగనున్న నేపథ్యంలో ఆదివారం ఎన్నికల సామగ్రి అందించే డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. సర్వేపల్లి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి వెంకటాచలం సమీపంలోని క్యూబా ఇంజనీరింగ్ కళాశాల, నెల్లూరు రూరల్, సిటీ నియోజకవర్గాలకు సంబంధించి కనుపర్తిపాడులోని ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాల, కోవూరు నియోజకవర్గానికి సంబంధించి వెంకటేశ్వరపురం పాలిటెక్నిక్ కళాశాల, ఆత్మకూరుకు సంబంధించి ఆంధ్ర ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఈవీఎంలు, పోలింగ్ మెటీరియల్ ఎన్నికల సిబ్బందికి అందజేసే డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఎన్నికల సిబ్బందికి అందజేస్తున్న ఈవీఎంలు, పోలింగ్ సామాగ్రిని కేటాయించే ప్రక్రియను నిశితంగా పరిశీలించారు. ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఎన్నికల ప్రక్రియను పూర్తిచేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట సర్వేపల్లి రిటర్నింగ్ అధికారి చిన్న ఓబులేసు, నెల్లూరుసిటీ రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్, కోవూరు ఆర్వో సేదు మాధవన్, ఆత్మకూరు ఆర్వో మధులత తదితరులున్నారు.



**పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి**

జిల్లాలోని 8 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని 2470 పోలింగ్ కేంద్రాల్లో ప్రశాంత వాతావరణంలో ఓటర్లు ఓటుహక్కు వినియోగించుకునేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ చెప్పారు. క్యూల్కైన్లు, తాగునీరు, టెంట్లు, కుర్చీలు మొదల్కైన సౌకర్యాలు సమకూర్చినట్లు చెప్పారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరగనుందని కలెక్టర్ చెప్పారు. 70శాతం పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ ఏర్పాటుచేశామని, పోలింగ్ కేంద్రాల వద్ద శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పటిష్ట పోలీసు బందోబస్తు చర్యలు చేపట్టామన్నారు.

**పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న సిబ్బంది**

జిల్లాలోని 8 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుంచి పోలింగ్ సిబ్బంది వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లారు. ఈవీఎంలు, ఎన్నికల సామగ్రితో సిబ్బంది వారికి కేటాయించిన బస్సుల్లో బయలుదేరి వెళ్లారు. పోలింగ్ సిబ్బందికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలను అధికారులు కల్పించారు. పోలింగ్ సిబ్బందికి అల్పాహారం, భోజన సౌకర్యాలకు ఇబ్బందులకు అన్ని ఏర్పాట్లు చేపట్టారు. పోలింగ్ విధుల్లో ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 20వేల మంది అధికారులు, సిబ్బంది పాల్గొంటున్నారు.

## నిరంతరాయంగా కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి పోలింగ్ పరిశీలన



**-వెబ్‌కాస్టింగ్ ద్వారా పర్యవేక్షణ**

**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్**

**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్ )**జిల్లాలో సోమవారం ఉదయం నుంచి మొదలుకానున్న సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రక్రియను నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్‌లోని కమాండ్ కంట్రోలు సెంటర్ నుంచి వెబ్‌కాస్టింగ్ ద్వారా నిశితంగా పరిశీలించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్ పేర్కొన్నారు.

ఆదివారం ఉదయం కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను కలెక్టర్ పరిశీలించారు. వెబ్‌కాస్టింగ్ ద్వారా పోలింగ్ కేంద్రాల్లోని ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. సి విజిల్, 1950 కాల్ సెంటర్ కు వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు అన్ని బృందాలు అప్రమత్తంగా వుండాలన్నారు. ఫ్లయ్యింగ్ స్క్వాడ్‌లు, స్టాటిస్టికల్ సర్వైయవల్ టీంలు నిరంతరం నిఘా వుంచి తనిఖీలు చేపట్టాలన్నారు. సోషల్‌మీడియా, ఎలక్ట్రానిక్‌మీడియాను పరిశీలించాలని, రాజకీయ ప్రకటనలు ప్రసారం కాకుండా చూడాలని, ఎక్కడ్కైనా ప్రసారం అయితే వెంటనే చర్యలకు ఉపక్రమించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సరళిని ఎప్పటికప్పుడు వెబ్‌కాస్టింగ్ ద్వారా పరిశీలిస్తూ, ఎక్కడ్కైనా సమస్య తలెత్తితే వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపట్టామన్నారు. కమాండ్ కంట్రోలు సెంటర్‌లోని అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వుంటూ పోలింగ్ ప్రక్రియను ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు.

# జలాశయంలో దిగజారిన జలాలు

### అట్టడుగుకు నీటి నిల్వ
### అధికారిక లెక్కల్లో 8.6 టీఎంసీలు
### సాంకేతికంగా 4 టీఎంసీలకే అవకాశం
### రానున్న రోజుల్లో తప్పని నీటి కష్టాలు

అనంతసాగరం (మేజర్ న్యూస్) సోమశిల జలాశయంలో నీటి నిల్వ అడుగంటాయి. 18 ఏళ్ల తర్వాత కరువు పరిస్థితులు పునరావృతం అయ్యాయి. షెడ్యూల్ ప్రకారం నీటి పంపిణీ చేపట్టకపోవడం.నీటి లీకేజీకి అధికారుల అనాలోచిత చర్యలు సెరాఘాతంగా పరిణమించిన వైనం.

జిల్లా జల నిధి సోమశిల ప్రాజెక్టు గడ్డు కాలాన్ని ఎదుర్కొంటోంది. 2006 తర్వాత ఎన్నడు ఈ తరహా పరిస్థితులు చోటు చేసుకోలేదు. డెడ్ స్టోరేజీ కంటే నీటి నిలువ అట్టడుగుకు చేరుకోవడం ఇది ప్రాజెక్టు చరిత్రలో మూడవసారి. 1994లో జలాశయంలో చుక్కనీరు లేకుండా ఎండిన చెరువు తరహా పరిస్థితులు చోటు చేసుకున్నాయి. 2001లో భారీ స్థాయిలో జలాశయానికి వరద నీరు పోటెత్తింది.తరువాత ఐదేళ్లు గడిచాక రెండోసారి 2006లో జలాశయంలో కేవలం 2.5 టీఎంసీలకు నీటి నిల్వ పడిపోయాయి. అప్పటినుండి ఇప్పటివరకు ఆ తరహా దుర్భర పరిస్థితులు ఎదురు కాలేదు. అయితే ప్రస్తుత పరిస్థితులను పరిశీలిస్తే అదే పరిస్థితిలకు అద్దం పడుతోంది.

**ప్రణాళికబద్ధ నీటి విడుదలే లోపం**

సాగునీటి కేటాయింపుల అనంతరం అధికారులు షెడ్యూలు ప్రకారం,ప్రణాళిక బద్ధంగా నీటి విడుదల చేపట్ట లేదు. సాగునీటి యాజమాన్య పద్ధతులకు లోబడి నీటి పంపిణీ విషయంలో అధికారులు అశ్రద్ధ వహిస్తూనే వచ్చారు.దీనితో భవిష్యత్తు త్రాగు, సాగు నీటి కష్టాలకు అడ్డుకట్ట వేయలేని



దుస్థితి ఏర్పడింది. గత ఏడాది అక్టోబర్ మాసంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి.ఆశించిన స్థాయిలో వర్షాలు పడక, ప్రాజెక్టుకు వరదనీటి జలాలు చేరక పంటల సాగు చేపట్టరాదని జిల్లా వ్యాప్త ప్రకటన చేశారు.అయితే తదుపరి మాసంలో స్వల్పంగా జలాశయానికి వరద వచ్చి చేరడం జరిగింది.ఈ నేపథ్యంలో జిల్లా రైతాంగం నారుమళ్ళకు ఉపక్రమించారు. రైతాంగ ఆవేదనను గుర్తించిన జిల్లా కలెక్టర్ క్రమ పద్ధతిలో పొదుపుగా నీటి పంపిణీ వినియోగం జరగాలని ఆదేశాలు ఇచ్చారు.అయితే ప్రాజెక్టు అధికారులు ఆ దిశగా నీటి పంపిణీ చేపట్టలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తద్వారా పవర్ టర్నల్ ద్వారా పెన్నా డెల్టాకు, ఉత్తర, దక్షిణ కాలువల ద్వారా ఆయకట్టుకు నీటి పంపిణీ విషయంలో పక్కా పొదుపు ప్రణాళికలు పాటించలేదు. ఇదిలా ఉంటే 50 ఎకరాల పైబడిన పెన్న,ఉత్తర,దక్షిణ కాలువల ఆయకట్టు మోతుబరి రైతుల సౌలభ్యం కోసం జిల్లా రైతుల భవిష్యత్తు ప్రయోజనాలను పనంగా పెట్టారన్న ఆరోపణలు విన వస్తున్నాయి.

**4 టీఎంసీలు మాత్రమే ఉండే అవకాశం ?**

ప్రస్తుతం జలాశయంలో అధికారిక లెక్కల ప్రకారం 8.6 టిఎంసిల నీటి నిల్వ ఉన్నది. అయితే సాంకేతికంగా ఇప్పటివరకు ప్రాజెక్టుకు కొనసాగిన భారీ వరదల నేపథ్యంలో సిల్ట్ (బురద, మట్టి నిల్వలు) అధికంగా ఉండే పరిస్థితులు.జలాశయ నిర్మాణం పూర్తి అయ్యాక 1984 ప్రాజెక్టులో నీటి నిల్వ ప్రారంభించిన నాటి నుండి ఈ 40 ఏళ్ల కాలంలో పూడిక ఏ స్థాయిలో ఉన్నది అన్న లెక్కలను నేటికీ గణించని పరిస్థితి నెలకొని ఉన్నది. అధికారులు ప్రాజెక్ట్ నిర్మాణ కాలం నాటి పరిస్థితులను బట్టి నేటికీ నీటి నిల్వలు లెక్కిస్తూ వస్తున్నారు. అయితే నీటి నిల్వ గణాంకాల్లో భారీ స్థాయిలో వ్యత్యాసాలు కచ్చితంగా ఉంటాయని రిటైర్డ్ సీనియర్ ఇంజనీరింగ్ అధికారులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.అది 3 నుంచి 5 టీఎంసీల మేర నీటి నిల్వలో వ్యత్యాసం ఉంటుంది అని వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అదే నిజమైతే ఇప్పటికే ఆ లెక్క డెడ్ స్టోరేజీ (7.5 టీఎంసీలు) కంటే దిగువన ఉన్నట్లే అని భావించవచ్చు. మొత్తం పెన్నా పరివాహక ప్రాంతాన్ని మూడు స్థాయిలుగా ఉంటోంది. నీటి ప్రవాహాన్ని, వెలాసిటీని బట్టి దిగువ, మధ్యస్థ, ఉన్నత భాగాలుగా విభజిస్తే జలాశయ ప్రాంతం లోతట్టు న ఉంటున్న పరిస్థితి. ఈ నేపథ్యంలో గడచిన 40 ఏళ్ల కాలంలో భారీ స్థాయిలో వరదలు వచ్చాయి. ఈ క్రమంలో టన్నులకొద్దీ వ్యర్థాలు, బురద, మట్టి జలాశయం వద్ద నిల్వగా పోగు చేయబడి ఉండవచ్చు ఈ కారణంగానే ఆ స్థాయిలో నీటి నిల్వలో వ్యత్యాసం ఉంటుంది అని సీనియర్ ఇంజనీర్లు భావిస్తున్నారు.

ఏది ఏమైనా భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకోకుండా, వాస్తవ పరిస్థితులను లెక్క కట్టకుండా,నీటి పంపిణీ విషయంలో పొదుపు యాజమాన్య పద్ధతులను పాటించకుండా ఉంటే త్రాగు సాగునీటి విషయంలో మూల్యం చెల్లించుకోక తప్పదన్నది స్పష్టం అవుతోంది.

## పోలింగ్ బూత్ లోకి వెళ్లాక ఓటు ఎలా వేయాలంటే




**నెల్లూరు (మేజర్ న్యూస్ )**పోలింగ్ బూత్‌లోకి వెళ్లగానే మీ దగ్గరున్న ఓటర్ ఐడీ కార్డు, పోలింగ్ స్లిప్ ను చూపించాలి. మొదటి సీట్లో కూర్చొనే పోలింగ్ అధికారి మీ ఓటర్ ఐడీ కార్డు సీరియల్ నెంబర్, పార్ట్ నెంబర్ ను తన వద్ద ఉండే జాబితాలోని వివరాలతో సరిపోలాయో లేదో చూసుకుంటారు. వివరాలన్నీ సరిగ్గా ఉన్నాయని నిర్ధారణ అయ్యాక మరో పోలింగ్ అధికారి మీ ఎడమ చూపుడు వేలిపై సిరా గుర్తు వేస్తారు. మీ వివరాలను (ఓటరు ఐడీ నెంబరు) ఫారం 17లో నమోదు చేస్తారు.ఓటరు జాబితాలో బొటనవేలి ముద్ర లేదా సంతకం చేయించుకుంటారు. పోలింగ్ వివరాల స్లిప్ ను ఇస్తారు. మూడో ఎన్నికల అధికారి ఆ స్లిప్ ను పరిశీలించి మీరు ఓటు వేయడానికి వీలుగా తన వద్ద ఉన్న ఓటింగ్ కంట్రోల్ యూనిట్ బటన్ నొక్కి మీ ఓటు నమోదయ్యేందుకు దాన్ని సిద్ధం చేస్తారు. అలాగే ఓటింగ్ కంపార్ట్‌మెంట్ లోకి వెళ్లడానికి అనుమతిస్తారు. ఓటింగ్ కోసం ఏర్పాటు చేసిన కంపార్ట్ మెంట్ లో ఓటేసే ఈవీఎం మెషీన్, దాని పక్కనే వీవీ ప్యాట్ యంత్రం ఉంటాయి. మీరు ఎవరికి ఓటేశారో కాగితంపై ముద్రించి చూపించే యంత్రమే వీవీ ప్యాట్.

ఈవీఎంపై అభ్యర్థుల పేర్లు ఒకవైపు, వారికి కేటాయించిన గుర్తులు మరోవైపు... వాటి పక్కనే నీలి రంగు బటన్ ఉంటాయి.

మీకు నచ్చిన అభ్యర్థికి కేటాయించిన గుర్తు పక్కన్నే ఉన్న నీలి రంగు బటన్‌ను నొక్కగానే రెడ్ లైట్ వెలుగుతుంది. బీప్ అనే శబ్దం వస్తుంది. ఆ వెంటనే వీవీ ప్యాట్ యంత్రంపై పచ్చటి లైట్ వెలుగుతుంది.

వీవీ ప్యాట్ పై ఉండే స్క్రీన్‌పై మీరు ఓటేసిన అభ్యర్థి తాలూకా గుర్తు, ఈవీఎంపై కేటాయించిన క్రమసంఖ్య, పేరు ముద్రించిన కాగితపు స్లిప్ ఏడు సెకన్లపాటు కనిపిస్తుంది. ఆ తరువాత ఈ స్లిప్ బాక్స్‌లోకి పడిపోతుంది. ఆ తర్వాత మళ్లీ బీప్ శబ్దం వస్తుంది. ఇలా జరిగితేనే మీ ఓటు నమోదైనట్లు అర్థం. ఈ ప్రక్రియలో ఏది జరగలేదని మీకు అనుమానం వచ్చినా పోలింగ్ కేంద్రంలో ఉండే ప్రిసైడింగ్ అధికారికి ఫిర్యాదు చేయాలి.

ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలు రెండూ జరుగుతున్నాయి కాబట్టి.. పోలింగ్ బూత్‌లో రెండు ఈవీఎంలు, రెండు వీవీ పాట్‌లు ఉంటాయి. ఓటర్లు రెండుసార్లు ఓటు హక్కు వినియోగించుకోవాలి.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు - జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్



**నెల్లూరు క్రైం ( మేజర్ న్యూస్)**శాంతిభద్రతలు పరిరక్షిస్తూ ప్రశాంత వాతావరణం లో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ ఆరిఫ్ హఫీజ్ తెలిపారు.సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎస్పీ జిల్లాలోని పోలింగ్ కేంద్రాలు, ఇవిఎం డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించడంతోపాటు బందోబస్తుకు వచ్చిన పోలీసు అధికారులు, సిబ్బందికి ఎన్నికల విధివిధానాలుపై దిశా నిర్దేశం చేశారు.ప్రజలు తమ ఓటు హక్కు స్వేచ్ఛగా వినియోగించుకోవడమే తమ లక్ష్యమన్నారు .నిష్పక్షపాతంగా, నిబద్ధతతో ఎన్నికల విధులు నిర్వహించాలి... అప్రమతంగా ఉండాలి, అలసత్వం వహించరాదన్నారు. ఆయా నియోజక వర్గాల పరిస్థితుల గురించి, పోలింగ్ కేంద్రాల వద్ద తీసుకున్న, తీసుకోవలసిన భద్రత చర్యల గురించి పలు సూచనలు ఇచ్చారు. పోలింగ్‌కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన ఏర్పాట్లు చేసామని,ఎన్నికల ప్రక్రియ అంతా సిసి కెమెరాలతో ప్రత్యేక నిఘా నీడలో ఉంటుందన్నారు. ఎన్నికల బందోబస్తు నిర్వహిస్తున్న తీరును సీసీటివి కెమెరాల ద్వారా కమాండ్ కంట్రోల్ రూం నుండి నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని చెప్పారు. ఏ చిన్న సమస్య తలెత్తినా వెంటనే సంబధిత అధికారులకు సమాచారం అందించాలన్నారు. పోలింగ్ కేంద్ర పరిధిలో విధులు నిర్వహించే మొబైల్ పార్టీలు, క్యూ ఆర్ టి ఫోర్స్ లలోని అధికారుల ఫోన్ నెంబర్ లు తెలుసుకొని ఉండాలన్నారు. అదేవిధంగా పోలింగ్ బూత్ ల దగ్గర ఓటర్లు, ప్రజలు గుంపులు గుంపులుగా గూమి కూడకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. జిల్లాలోని అన్నీ సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ కు కేంద్ర బలగాలను కేటాయించడం జరిగిందన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం నిభందనలు అనుసరించి తమ విధులను పారదర్శకముగా నిర్వర్తించాలన్నారు.ఎటువంటి సందేహాలు, చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలు జరుగుతున్న డయల్ 112 , దగ్గరలోని సంబంధిత పోలీసు స్టేషన్ నందు ఫిర్యాదు చేయవచ్చు. అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్పీ పేర్కొన్నారు. ఎస్పీ వెంట పోలీసు అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## సర్వం డబ్బుమయం

**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:-** ఓటు హక్కు జన్మ హక్కు ఓటు అమ్ముకుని నిన్ను నీవు అమ్ముకోవద్దు ఓటు హక్కుతో ప్రజాస్వామ్యంను పరిరక్షణ చేసుకోవాలి. ఒక్కరోజు నీవు అమ్ముడుపోతే ఐదు సంవత్సరాలపాటు గులామ్ గిరి చేయాలి. ఓటే నీకు వజ్రాయుధం వంటి అనేక మాటలు చెప్పుకోవడానికి పలకడానికి పనికి వస్తున్నాయి. ఆచరణలో ఏ ఒక్కటి కూడా అమలు చేయలేని పరిస్థితి విశాల ప్రజాస్వామ్యం అనే భారతదేశంలో నెలకొంది అనేది వాస్తవం. చిన్న స్థాయి ఉద్యోగం నుంచి ఉన్నత స్థాయి ఉద్యోగం వరకు ఏదో ఆశించి ఎన్నికల విధులు నిర్వహిస్తున్నారు. అనే తరహాలో ఓటరు సైతం ఆలోచించి ఎవరి స్థాయి వారే దిగదార్చుకోవడం జరుగుతుంది. ఏదో సామాన్య ఓటరు, కూలి, నాలి చేసుకొని జీవించే ఓటరు 2000 నుంచి 3000 కోసము ఆశించిన అర్థం ఉందేమో కానీ ఒక స్థాయిలో ఉంటూ ఆర్థికంగా బాగా ఉన్న వారు కూడా డబ్బు కోసం చేయి చాచడంలో అర్థమే లేదని చెప్పవచ్చు ఒక ఉన్నత స్థాయి హెూదాలో పనిచేసే, పదవీ విరమణ పొందిన వారు కూడా ఓటరు 2000కు అమ్ముకోవడం మరింత దారుణం. ఇలాంటి సంఘటన బుచ్చిరెడ్డిపాలెం మండల పరిధిలో వెలుగు చూస్తున్నాయి చూస్తున్నాయి. ముఖ్యంగా కోవూరు నియోజకవర్గంలో ఇలాంటి సంఘటనలు అత్యధికంగా జరిగినట్లు సమాచారం. ప్రజాస్వామ్య దేశంలో ఎన్నికలు కీలకమైనవి ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు అనే వజ్రాయుధం లాంటిది. ప్రజాస్వామ్య దేశాలలో భారతదేశ అతిపెద్ద దేశం. భారతదేశంలో ఎన్నికల ప్రక్రియ ఎంతో కీలకమైనది. అలాంటి ఎన్నికల ప్రక్రియ కట్టల పాము విషపు కోరల్లో చిక్కుకుంది. చైతన్యం కలిగిన విద్యావంతులు పెరిగినప్పటికీ ఎన్నికల ప్రక్రియలు నోట్ల కట్టలే రాజ్యమేలుతున్నాయి. ఇది ప్రజాస్వామ్య మనుగడకు తీవ్ర విఘాతం కలిగిస్తుంది. 2024 లో జరుగుతున్న ఎన్నికల హడావుడి హంగామా చూస్తుంటే సాధారణ సగటు నాయకుడు ఈ ఎన్నికల ప్రక్రియలో వెనుకబడి పోతున్నాడు. ధన ప్రభావం ప్రధానంగా కనిపిస్తుంది. భారతీయ ఎన్నికల సంఘం పార్లమెంట్ అభ్యర్థి 95 లక్షల వరకు అసెంబ్లీ అభ్యర్థి దాదాపు 45 లక్షల వరకు ఎన్నికలలో ఖర్చు పెట్టుకోవచ్చు అనే నిబంధన విధించింది. అయితే నిబంధనలకు తూట్లు పొడుస్తూ గాలికి వదిలేసి నోట్ల కట్టలు విచ్చలవిడిగా గ్రామాలలో నోట్ల కట్ల రాజ్యమేలుతున్నాయి. మద్యం ఏరులై ప్రవహిస్తుంది.

## పేదోడి ఫ్రిడ్జ్ కు భలే గిరాకీ

**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:-** పేదోడి ఫ్రిడ్జ్ కు భలే గిరాకి ఏర్పడింది . మట్టి పాత్రల ప్రయోజనాలు కలిగిస్తాయి ప్రాచీన న కాలం నుంచి నేటి వరకు మట్టి పాత్ర ల వినియోగాలు అధిక ప్రాధాన్యత ఇచ్చేవారు తినే పాత్రల నుంచి తాగే పాత్రల వరకు మట్టితో తయారుచేసిన పాత్రలోనే వినియోగించేవారు నేటికీ నాటికి ఆదరణ ఏమాత్రం తగ్గలేదు. నేటి సమాజంలో శుభ్రత అశుభ్ర కార్యక్రమాలు మట్టి పాత్రలను వినియోగిస్తున్నారు. కానీ చాలా గ్రామాలలో సిల్వర్ పాత్రలు మార్కెట్లోకి రావడంతో మట్టి పాత్రలకు ఆదరణ తగ్గిందని చెప్పుకోవచ్చు. వీటిపై ఆధారపడి జీవించే పలు శ్రామిక కుటుంబాలు జీవనం సాగిస్తున్నారు. సుమారు రెండు దశాబ్దాల కిందట వరకు ప్రతి ఒక్కరు మట్టి పాత్రలోనే వినియోగించుకునేవారు ఎండాకాలం వచ్చిందంటే చాలు కుండలకు భలే గిరాకి కొనుక్కొని వెళతారు. వాటిలో మంచినీరు పోసి ప్రజలు దాహాన్ని తీర్చుకుంటారు. మట్టి కుండలు, పాత్రలతో అంతా మంచే అంటున్న నిపుణులు కుండలోని నీటితో వడదెబ్బ రిస్క్ ఉండదు వైద్యులు జీర్ణ జీవక్రియలకు మేలని వెల్లడి మట్టి పాత్రలో వండుకోవడం వల్ల కూడా చాలా లాభాలు ఉంటాయని మంచి రుచితో పాటు పోషకాలకు నష్టం ఏర్పడదని వివరణ మట్టి నుంచే వచ్చాం... మట్టితోనే సహజీవనం తిరిగి మట్టిలోనే కలిసి పోదాం ఇదంతా పకృతి ఏర్పాటు మరి మట్టి పాత్రల మట్టికుండలను ఎందుకు దూరం చేసుకుంటున్నాం ఇప్పటికీ పల్లెల్లో మట్టి కుండలు కనిపిస్తుంటాయిమ మట్టి పాత్రలో వండుకొని తినేవారు కూడా ఉన్నారు. బంగారు ఇప్పుడు మట్టి కుండలోని నీటిని తాగుతుంటారు. కానీ పట్టణ వాసులు వీటికి దూరమయ్యారు. ఆటోమేటిక్ ఎయిర్ ప్యూరిఫైయర్లు, ఫ్రీజర్బాటిళ్లలోని నీటితో అనారోగ్యం కోనీ తెచుకుంటున్నారని వైద్య నిపుణులు చెబుతున్నారు. మట్టి కొండలలో మీరు తాజాగా ఉంటుంది చల్లగా ఉంటుంది మట్టి కుండలో నీరు తాగడం వలన జీవక్రియలు మెరుగుపడతాయి.

సూర్య

# ఉదయగిరి నియోజకవర్గం

# గిరి పీఠం ఎవరిని వరించునో

## ఎన్నికలకు సిబ్బంది సిద్ధం





**ఉదయగిరి మేజర్ న్యూస్.** మండల కేంద్రమైన ఉదయగిరి లో గల హైస్కూలు నందు ఎన్నికల సిబ్బందికి ఎన్నికల సామాగ్రి అందించడం జరిగింది.. సిబ్బందికి గల సెంటర్లను కేటాయించి రూట్ మ్యాప్ ల ద్వారా వారిని గమ్యస్థానాలకు చేర్చడం జరిగింది. నియోజకవర్గంలోని 323 పోలింగ్ సెంటర్లకు గాను 323 ఓపిఓ లను 323 ఏపీఓ లను 1938 మంది సిబ్బందిని సంసిద్ధం చేయడం జరిగిందని వారిని వారి సెంటర్లకు ఆర్టీసీ బస్సులను ఏర్పాటుచేసి అందులో తరలించడం జరిగిందని ఆర్వో రాజా రమేష్ ప్రేమ్ కుమార్ తెలిపారు. బందోబస్తుకు గాను ఒక డీఎస్పీ స్థాయి అధికారిని 12 మంది సీఐలను 12 మంది ఎస్ఐలను 450 మంది ఇతర పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. మే 13వ తేదీన సోమవారం జరిగే సార్వత్రిక ఎన్నికలకు ఉదయగిరి నియోజకవర్గంలో పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. ప్రశాంతమైన వాతావరణం లో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా జిల్లా కలెక్టర్ ఎం హరి నారాయణ ఆదేశాల మేరకు బూత్ స్థాయి అధికారులను ఏర్పాటు చేసి ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు సిబ్బందికి అన్ని సౌకర్యాలు కల్పించినట్లు వారు తెలిపారు దాదాపుగా ఉదయగిరి నియోజకవర్గంలో దాదాపు రెండు లక్షల 50 వేల మంది ఓటు హక్కును వినియోగించుకో ఉన్నారని ప్రతి ఒక్క ఓటరు తమ ఓటును స్వచ్ఛందంగా వినియోగించుకోవడానికి ఎన్నికల సంఘం అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో %సూ=సా% నెహ్రూ బాబు తదితరులు పర్యవేక్షించి ఎన్నికలకు సిబ్బందిని సమా యత్వం చేసినట్లు తెలిపారు.














**వింజమూరు మేజర్ న్యూస్** ఉదయగిరి నగరం క్రీస్తుశకం 14వ శతాబ్దానికి చెందినది ఇది ఒడిశాలోని గజపతులకు అధిపతి అయిన గజపతి స్థానిక రాజ్యానికి రాజధానిగా ఉండేది క్రీస్తుశకం 1512లో విజయనగరం కృష్ణదేవరాయల పాలనలోకి రాగా గజపతి నిర్మించిన ఉదయగిరి కోట చాలా ధాన్యాలు దుర్గమంగా ఉండేది కృష్ణదేవరాయలు 18 నెలల పాటు కొనసాగించి దుర్గము మైన కోటను వశపరచుకున్నాడు గజబతులు మరియు విజయనగర సామ్రాజ్య కాలంలో కోట బాగా విస్తరింపబడింది నగరం చుట్టూ పక్కల వెయ్యి అడుగుల ఎత్తు ఉన్న కొండ గోడలతో చుట్టబడి ఉండేది కోటా 13 భవనాలను కలిగి వాటిలో ఎనిమిది కొండపైన ఐదు కొండ క్రింది భాగాన ఉండేవి విజయనగర సామ్రాజ్య పతనం తర్వాత అబ్దుల్లాఫత్ యొక్క సుల్తాన్ అహ్మద్ ఫ్రాక్షసే పాలింపబడింది కొండపై ఉన్న మసీదులలో రెండు పర్సన్ చేస్తున్నారు 1682లో అబ్దుల్లా ఆరాఫత్ అతని వారసులు1859 వరకు నియంత్రించ గలిగారు పూర్వం ఎంతో ప్రాముఖ్యత కలిగిన ప్రదేశంగా ఇప్పుడు పట్టణాన్ని చుట్టుముట్టిన గోడలు దాదా పూర్తిగా కనుమరుగై పోయాయి కొండపై ఎనిమిది మరియు కింద 5 గోడల లోపల సమాధులు దేవాలయాలు మరియు రాజభవనాల పురాతన అవశేషాలు మాత్రమే ఉన్నాయి ఇలాంటి ప్రాధాన్యత కలిగిన ఉదయగిరి నుండి ఎంతోమంది ఉద్దండులో రాజకీయ సమరంలో నిలుచున్నారు 1955లో ఉదయగిరి జనరల్ కాగా షేక్ మౌలానా సాహెబ్ కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసి 84 46 ఓట్లను సాధించగా కోటపాటి గురుస్వామి రెడ్డి సిపిఐ పార్టీ తరఫున 78 68 ఓట్లను సాధించారు 1962లో కాసిం వెంకటరెడ్డి కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసి 1712 8 ఓట్లను సాధించగా ఆయన సమీప అధ్యక్ష పాపిరెడ్డి సిపిఐ పార్టీ నుండి పోటీ చేసి పదివేల726 ఓట్లను పొందారు 1967 సంవత్సరంలో స్వతంత్ర అభ్యర్థిగా ఎం ధనేకుల నరసింహం 29,500 ఓట్లు సాధించగా కోవి రామయ్య చౌదరి కాంగ్రెస్ పార్టీ నుండి బరిలో నుండి 19826 ఓట్లు పొందారు 1972వ సంవత్సరంలో పొన్నెబోయిన చెంచురామయ్య కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసి 30082 ఓట్లను సాధించగా స్వతంత్ర పార్టీ అభ్యర్థిగా మేడ తిమ్మయ్య 15 వేల ఎనిమిది వందల అరవై ఎనిమిది ఓట్లను పొందారు 1978లో జనతా పార్టీ తరఫున ముప్పవరపు వెంకయ్య నాయుడు 33268 ఓట్లను సాధించారు ఆయన సమీప అభ్యర్థి ఇందిరా కాంగ్రెస్ అభ్యర్థి మాదాల జానకిరామ్ బరిలో నిలిచి 23608 ఓట్లను సాధించారు 1983లో భారతీయ జనతా పార్టీ తరఫున ముప్పవరపు వెంకయ్య నాయుడు పోటీ చేసి 42 వేల 694 ఓట్లను కాంగ్రెస్ పార్టీ తరఫున మేకపాటి రాజమోహన్ రెడ్డి పోటీ చేసి 22 వేల 194 ఓట్లను పొందారు 1985లో మేకపాటి రాజమోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా 34,464 ఓట్లను పొందారు స్వతంత్ర పార్టీ అభ్యర్థిగా కంభం విజయరామిరెడ్డి 189 51 ఓట్లు పొందారు 1989వ సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మాదాల జానకిరామ్ 46వేల 556 ఓట్లు సాధించారు తెలుగుదేశం పార్టీ తరఫున కంభం విజయరామరెడ్డి 42వేల 794 ఓట్లు సాధించారు 1994లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మాదాల జానకిరామ్ 267 93 ఓట్లను సాధించగా స్వతంత్ర అభ్యర్థిగా కంభం విజయరామిరెడ్డి 51 712 ఓట్లను సాధించారు 1999లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి 39 వందల ఇరవై ఓట్లను సాధించగా కంభం విజయరామిరెడ్డి తెలుగుదేశం పార్టీ తరఫున 43995 ఓట్లను సాధించారు 2004వ సంవత్సరంలో మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా 55076 ఓట్లను సాధించగా తెలుగుదేశం పార్టీ తరఫున కంభం విజయరామిరెడ్డి 32 వేల ఒక ఓటు 2009వ సంవత్సరంలో మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసి 69 352 ఓట్లను సాధించగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా కంభం విజయరామిరెడ్డి 55 870 ఓట్లను సాధించారు 2012 ఉప ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి 75 103 ఓట్లను తెలుగుదేశం పార్టీ తరఫున బొల్లినేని వెంకట రామారావు 44505 ఓట్లను సాధించారు 2014వ సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా బొల్లినేని వెంకటరామారావు 85873 ఓట్లను సాధించగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి 82వేల 251 ఓట్లు సాధించారు 2019 సంవత్సరంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి106485 ఓట్లు సాధించగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా బలనేని వెంకట రామారావు 69959 ఓట్లను పొందారు ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ పాల్పడిన వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డిని పార్టీ సస్పెండ్ చేయడంతో తెలుగుదేశం పార్టీ తీర్థం తీసుకున్నారు ప్రస్తుత ఆయన సోదరుడు మేకపాటి రాజగోపాల్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలిచి ఉండగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ఎన్నారై కాకర్ల సురేష్ బరిలో నిలిచారు ఇద్దరు మొదటిసారిగా ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చినవారు మేకపాటి రాజగోపాల్ రెడ్డికి రాజకీయ అనుభవం చతురత కలిగిన వ్యక్తి గతంలో తన సోదరుల గెలుపు కోసం పరోక్షంగా రాజకీయంగా సూచనలు సలహాలు అందించి విజయం కోసం కృషి చేశాడు అదేవిధంగా కాకర్ల సురేష్ రెండు సంవత్సరాల క్రితం కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ను ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ అనూహ్యంగా బొల్లినేని వెంకట్రామారావును అధిగమించి తను టిక్కెట్ సంపాదించాడు ట్రస్టు సేవా కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళ్లి తన విజయానికి సహకరించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు అలాగే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కలిగిరి పట్టణానికి చెందిన సోము అనిల్ కుమార్ రెడ్డి బరిలో ఉన్నారు ఆయన ప్రత్యక్ష రాజకీయాల రావడం కొత్తయినా తన విజయాన్ని కృషి చేయాలని ఓట్లను అభ్యర్థిస్తూ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు అలాగే బీఎస్పీ అభ్యర్థిగా కాకుటూరు పుష్పాంజలి నల్లపునేని వెంకటేశ్వర్లు పైడి మనోహర్ఎమ్మెల్యే బరిలో ఉన్నారు అలాగే స్వతంత్ర అభ్యర్థులుగా వేణుగోపాల్ వెంకటరమణా రెడ్డి కే కృష్ణారెడ్డి తదితరులు స్వతంత్ర అభ్యర్థులుగా పోటీలో నిలిచారు ఈసారి ఓటర్ల తీర్పు ఎటువైపు ఉంటుందో వేచి చూడాల్సి ఉంది అలాగే గిరిపీఠం ఎవరిని వరిస్తుంద ఎవరిది అదృష్టం వరిస్తుందో చూడాల్సి ఉంది

# భవిష్యత్ ను మార్చే ఆయుధమైనా



**వరికుంటపాడు మేజర్ న్యూస్**ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలంటే ఓటు హక్కు ఒక్కటే మార్గం. తాయిలాలకు లొంగి ప్రశ్నించడం మరిచిపోతే.. ప్రగతి కుంటుపడుతుంది. ఓటుహక్కు దేశ భవిష్యత్ ను మార్చే ప్రజా ఆయుధం. అందుకే ఓటును దుర్వినియోగం చేయకుండా తగిన ప్రాధాన్యతను గుర్తించి సరైన నాయకుడిని ఓటరు ఎన్నుకోవాలి. అప్పుడే ప్రజాస్వామ్యం మనగలుగుతుంది. ఓట్లు వేయడాన్ని ప్రజలు రాజకీయ ప్రక్రియలో భాగంగానే చూస్తూ.. నోటు తీసుకుని ఓటు వేస్తే ప్రశ్నించే హక్కును కోల్పోతారనే విషయం మరిచిపోతే ఎలాంటి ప్రయోజనం ఉండదు. ప్రజలు ఒక్క రోజు వేసే ఓటే.. వారి ఐదేళ్ల తలరాతను నిర్ణయిస్తుంది. రాజకీయాల తలరాతలను మార్చేదిగా ఓటు ఉండాలి. అలాకాకుండా.. నోటు తీసుకుని ఓటు వేస్తే.. జవాబుదారీతనం ఉండదు ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మనది. పంచాయతీ మెంబర్ నుంచి పార్లమెంట్ మెంబర్ దాకా జరిగే ఎన్నికల్లో పాలకులను ఓటుతో నే ఎన్నుకునే ఎన్నికల వ్యవస్థ మనది. స్వేచ్ఛగా ప్రజలు ఓటు వేసే హక్కును మన రాజ్యాంగం కల్పించింది. ఆర్టికల్ 326 ద్వారా 18 ఏళ్లు నిండిన ప్రతి పౌరుడికి కుల, మత, ప్రాంతీయ, వర్గ, వివక్ష బేధం లేకుండా ఓటు హక్కు వచ్చింది. ఎన్నికలు వస్తే ముందుగా రాజకీయ పార్టీలు, నేతలు చేసే దుష్టాలోచన ఏమిటంటే.. ఓటర్లను ఎలా లొంగదీసుకోవాలి? ఏమిచ్చి ప్రలోభపెట్టాలి? ఓటర్లను సంతలో పశువులను కొన్నట్టుగా కొనడం.. మత ప్రాతిపదికగా గంపగుత్తగా వేయించుకోవడం దుష్ట రాజకీయ సంస్కృతికి సాక్షాత్కారంగా నిలుస్తున్నది. ప్రజాస్వామ్యంలో ప్రజలే పాలితులు. ప్రజలే ఓటర్లు. ప్రజలే పాలకులను ఎన్నుకుంటారు. ఓటు, ఎన్నిక, మెజార్టీ, అధికారం.. ఇవే ప్రజాస్వామ్యానికి మూలాధారాలు. ఎన్నికల్లో నిలబడాలి. మెజార్టీ ఓట్లతో గెలవాలి. ఒక్క ఓటు తేడాతో ప్రజాప్రతినిధి కావొచ్చు. అధికారం చేపట్టొచ్చు. ప్రజాస్వామ్యంలో బుల్లెట్ కంటే బ్యాలెట్ గొప్పదని చాటుతాం. ఓటే వజ్రాయుధం అని నినదిస్తాం. అలాంటి ఓటు నేటి కాలంలో రాజకీయ పార్టీల నోట్ల కట్టలకు లొంగిపోతుండటం ఆందోళన కలిగిస్తున్నది. ఎన్నికల్లో నీతి, నిజాయతీతో కూడిన గెలుపుకంటే డబ్బుతో ఓట్లను కొని గెలిచే సంస్కృతి అంతకంతకూ పెరుగుతున్నది. మెజార్టీ ఓట్లను కొనుగోలు చేస్తే చాలు.. గెలుపు తమదే అనే ధోరణి రాజకీయ పార్టీల్లో హెచ్చుమీరుతున్నది వందల కోట్లలో డబ్బులు ఖర్చు చేసిన వారే చట్టసభల్లో అడుగుపెట్టే జాఢ్యం పెరుగుతున్నది ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థికి ప్రచార ఖర్చులకు.. ఎమ్మెల్యే అభ్యర్థికైతే రూ. 25 లక్షల లోపు, లోక్ సభ అభ్యర్థికి రూ.75 లక్షల లోపు ఖర్చు చేసుకునే వెసులుబాటును ఎన్నికల సంఘం చట్టప్రకారం కల్పించింది. అయితే ఈ ఖర్చులకు.. వాస్తవంగా అభ్యర్థులు పెడుతున్న ఖర్చులకు పొంతన ఉండటం లేదు. ఎన్నికల కమిషన్ అభ్యర్థులు ఖర్చులపైన నిఘా పెడుతున్నా.. విచ్చలవిడిగా సాగుతున్న డబ్బు, మద్యం పంపకాలు జరుగుతున్నాయన్నది బహిరంగ రహస్యం.ఎన్నికల్లో కోట్ల రూపాయలు ఖర్చుచేసి గెలిచిన అభ్యర్థులు, ఆ తర్వాత అధికార బలంతో అవినీతికి పాల్పడటం.. వందల కోట్లకు పడగలెత్తడం.. మానవాభివృద్ధి విఘాతకులుగా మారుతున్నారనే అభిప్రాయం ఉంది.అది రాజకీయ పార్టీలు, నేతల అక్రమాలకు తావిస్తుంది. ఒక వ్యవసం ప్రజాప్రతినిధి ఎంత అవసరమో, అతడిని ఎన్నుకునేందుకు ఓటరు అంతే ముఖ్యం! నా ఓటే.. నా భవిష్యత్ అనే చైతన్యం పెరగనంత కాలం.. ఓటును నోటుతో కొనుగోలు చేసినంతకాలం ప్రజాస్వామ్యం వర్ధిల్లదు. ఈ దిశగా ఓటర్లలో చైతన్యం తీసుకురావడం ఎంత ముఖ్యమో.. పటిష్టమైన ఎన్నికల సంస్కరణలు రావాలి. రాజకీయ పార్టీల ఓట్ల కొనుగోలు వైఖరి మారే మౌలిక సంస్కరణలు, పటిష్ట నిబంధనలు రావాలి.

ఓటర్లను దేవుళ్లతో పోలుస్తుంటాం. కానీ.. రాజకీయ పార్టీలు నీతి, నైతికతకు సమాధి కట్టి.. డబ్బు, కండ, అధికార బలం ఓటర్లపై ప్రయోగిస్తూ.. మందు, మటన్, విందు తాయిలాలు పంచుతూ నిర్బంధంగా వేసేలా, నోటు తీసుకుని, ఆ తర్వాత వేయకుంటే ఏం చేస్తారోననే భయానక పరిస్థితుల్లోకి నెట్టివేశాయి.“ చేపలను పట్టాలంటే గాలానికి ఎరను గుచ్చి వేయాలి. ఎన్నికల్లో గెలవాలంటే మనీ, మందు, మటన్ పంచి ఓటర్లను బుట్టలో వేసుకోవాలి. ఇలా ఓటర్లకు తాయిలాల ఎలా చూపి.. చేపల లెక్కనే రాజకీయ పార్టీలు వల వేస్తున్నాయి.నోటు ఎర అని తెలిసినా ఓటర్లు ఆ ప్రలోభానికి తలొగ్గకుండా ఉండలేకపోతున్నారు. ఎన్నికల్లో రాజకీయ పార్టీలు పెట్టే ఖర్చుకు లెక్కే లేకుండా పోయింది. తమ ఓటుకు ఎంఆర్పీ లాగా ఓ రేటు నిర్ణయించుకుని, అంతే ఇవ్వాలని పట్టుబడుతూ.. నేతలను నిలదీసే స్థాయికి ఓటర్లు దిగజారుడం వెళ్లడం ప్రజాస్వామ్యంలో ఇంతకంటే మరో విపత్కర పరిస్థితి ఉండదేమో!

# ఆత్మకూరు నియోజకవర్గం

## ప్రశాంత ఎన్నికలకు సర్వం సిద్ధం



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు నియోజకవర్గ ఉప ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా, సోమవారం నాటి పోలింగ్ స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు సిర్వం సిద్ధం చేశామని జిల్లా కలెక్టర్ వెం.హరినారాయణన్ పేర్కొన్నారు. ఆయన ఆదివారం ఆత్మకూరులోని ఆంధ్రా ఇంజనీరింగ్ కాలేజిలో ఎన్నికల రిసెప్షన్‌సెంటర్‌ను పరిశీలించారు. అక్కడ మెటీరియల్ పంపిణీ తదితర ప్రక్రియను నిశితంగా పరిశీలించారు. ఎన్నికల సిబ్బందికి పలుసూచనలు, ఆదేశాలు జారీచేశారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల13వతేదీన పోలింగ్ ప్రశాంతవాతావరణంలో స్వేచ్ఛగా ఓటర్లు తమ ఓటును వినియోగించుకునేలా అన్నీ ఏర్పాట్లు చేశామన్నారు. ఆదివారం సాయంత్రానికి పోలింగ్ సిబ్బంది, సూక్ష్మపరిశీలకులు, వెబ్‌క్యాస్టింగ్ సిబ్బంది తమకు కేటాయించిన పోలింగ్‌కేంద్రాలకు చేరుకుంటారన్నారు. సోమవారం ఉదయం 7గంటలనుండి సాయంత్రం 6గంటలవరకు పోలింగ్ జరుగుతుందన్నారు. ప్రతి రెండు గంటలకు పోలింగ్‌శాతం తెలిపేలా ఏర్పాట్లు చేశామన్నారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి, స్థానిక ఆర్డీవో కె.మధులత, తహశిల్దారు శివనాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అభ్యర్థుల భవితవ్యం బాక్సుల్లోకి చేరేది నేడే

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు నియోజకవర్గంలో జరుగనున్న ఎన్నికల్లో పోటీలో ఉన్న అభ్యర్థుల భవితవ్యం బ్యాలెట్‌బాక్సుల్లోకి సోమవారం చేరనుంది. ఎన్నికల పోలింగ్ సోమవారం జరుగనుండగా బరిలో ఉన్నవారికి ఎవరెవరికి ఎంతటి ప్రజాదరణ ఉంటుందో ఓటర్లు తమ బ్యాలెట్ ద్వారా బాక్సుల్లోకి చేరవేయనున్నారు. ఎన్నికల ప్రక్రియలో భాగాంగా సోమవారం పోలింగ్ జరుగనుంది. ఈ ఎన్నికల బరిలో13మంది అభ్యర్థులు వివిద పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు బరిలో ఉన్నారు. మొత్తం 15మంది అభ్యర్థులు 27 నామినేషన్లు దాఖలు చేశారు. అదనంగా దాఖలు చేసిన నామినేషన్లు రద్దయిపోగా వివిద కారణాలతో 13మంది అభ్యర్థుల నామినేషన్లు సక్రమమని అధికారులు నిర్ధారించారు. వారిలో ఆనం రామనారాయణరెడ్డి,తెలుగుదేశం(సైకిల్), చేవూరు శ్రీధర్‌రెడ్డి,కాంగ్రెస్(హస్తం), తొగతారి కృష్ణ,బిఎస్‌పి(ఏనుగు), మేకపాటి విక్రమ్‌రెడ్డి, వైఎస్‌ఆర్‌కాంగ్రెస్(ఫ్యాన్), నెల్లూరు కృష్ణారెడ్డి,యుగతులసి పార్టీ(రోడ్‌రోలర్), బెల్లంకొండ వెంకటేష్,విశ్వజనపార్టీ(బక్కెట్), బొడ్డే రాజేశ్వరి, పిరమిడ్‌పార్టీఆఫ్‌ఇండియా(ఫ్లూట్), నాగసాయి రామనారాయణరెడ్డి, జాతీయజనసేన(పెన్‌స్టాండ్), రామిశెట్టి వెంకటేశ్వర్లు,సమాజ్‌వాదీపార్టీ, (సైకిల్‌పంప్), సయ్యద్ షుక్కూర్, ఇండియన్‌యూనియన్ ముస్లింలీగ్ (నిచ్చెన), గంగినేని శ్రీనివాసులు, ఇండిపెండెంట్(బ్యాట్), నాగేళ్ళ వెంకటభాన ుప్రకాష్,ఇండిపెండెంట్(లాప్‌టాప్), ధనిరెడ్డి రామనారాయణరెడ్డి ఇంటిపెండెంట్ (గ్లాస్)లు బరిలో ఉన్నారు. నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2,13,287మందికాగా పురుషులు 1,04,886మంది, స్త్రీలు 1,08,393మంది ఉన్నారు. 278 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎన్నికల ప్రచారం శనివారం సాయంత్రానికి ముగియగా ఆదివారం రిసెప్షన్‌సెంటర్‌లో ఎన్నికల సిబ్బందికి మెటీరియల్ పంపిణీ చేసి పోలింగ్ కేంద్రలకు పంపారు. సోమవారం పోలింగ్ జరుగనుంది. ఎన్నికల రణరంగంలో 13మంది పోటీదారులుగా ఉండగా ప్రధానపోటీ తెలుగుదేశం,వైసిపిల మధ్యనే ఉంటుందని పలువురు భావిస్తున్నారు..

## పోలింగ్‌కు అన్నీ కట్టుదిట్టమైన ఏర్పాట్లు

### -రిటర్నింగ్ అధికారిణి మధులత

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారప్రక్రియ శనివారం సాయంత్రం ఆరుగంటలకు ముగిసిందని, 13వతేదీన పోలింగ్ జరుగనుండగా అందుకు సంబంధించి అన్నీ ఏర్పాట్లు పకడ్బంధీగా, కట్టుదిట్టంగా చేశామని ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్, స్థానిక ఆర్డీవో కె.మధులత పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఆంధ్రా ఇంజనీరింగ్ కాలేజిలో ఏర్పాటు చేసిన రిసెప్షన్‌సెంటర్‌లో ఎలక్షన్ సిబ్బందికి మెటీరియల్ అందజేశామని, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సుల్లో సిబ్బంది తమకు కేటాయించిన పోలింగ్‌కేంద్రాలకు తరలివెళ్ళారని, సోమవారం ఉదయం 7గంటలనుండి సాయంత్రం 6గంటలవరకు పోలింగ్ జరుగుతుందని, అనంతరం ఇవిఎంలను ఆత్మకూరులోని ఇంజనీరింగ్ కాలేజికి చేర్చుతారని ఆమె తెలిపారు. నియోజకవర్గంలో 278పోలింగ్ కేంద్రాలుండగా పోలింగ్‌కు సిబ్బందిని సిద్ధం చేశామని, మెటీరియల్‌ను కూడా అందించామని, పోలింగ్ కేంద్రాల్లో అన్నీ వసతులు ఏర్పాటుచేశామని ఆమె తెలిపారు. గుర్తించిన సమస్యాత్మక గ్రామాల్లో గట్టిబందోబస్తు ఏర్పాటు చేయనున్నామని, అభ్యర్థులు సూచించిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై కూడా ప్రత్యేక దృష్టి సారించామని ఆమె తెలిపారు.



సిసికెమెరాలు, వీడియోగ్రాఫర్లు, వెబ్‌క్యాస్టింగ్ , మైక్రోఅబ్జర్వర్లు ఏర్పాటు చేశామని, ప్రశాంతంగా పోలింగ్ జరిగేలా ఏర్పాటు చేశామని, ఓటర్లందరూ తప్పకుండా వచ్చి ఓటును వినియోగించుకోవాలని ఆమె కోరారు. ఓటర్లు తమ ఓటు స్లిప్పుతో పాటు ఎలక్షన్‌కమీషన్ నియమావళి ప్రకారం తప్పకుండా 12రకాల్లో ఏదో ఒక ఆధార్, పాన్‌కార్డు,డ్రైవింగ్‌లైసెన్సు,బ్యాంక్‌పాస్‌బుక్, పాస్‌పోర్టు తదితర ఫోటో ఉండే గుర్తింపు కార్డు తప్పకుండా తెచ్చి ఓటు వేయాలన్నారు. ప్రశాంతంగా పోలింగ్ జరిగేందుకు ప్రజలందరూ సహకరించాలని మధులత కోరారు.

## ఎన్నికలకు సర్వం సిద్ధం పోలింగ్ బూతులకు చేరుకున్న సిబ్బంది

**తోటపల్లి గూడూరు మేజర్ న్యూస్:**తోటపల్లి గూడూరు మండలంలో సోమవారం నిర్వహించే ఎన్నికల సందర్భంగా సర్వం సిద్ధం చేసినట్లు ఎన్నికల అధికారి తెలిపారు. మొత్తం మండలంలో 50 బూతులకు గాను మొత్తం ఓట్లు 41 వేల 600 ఉండగా అందులో పురుషులు 19,946 మహిళలు 21 వేల651 ఉండగా ఇతరులు 3 ఉన్నారు ఆయా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఇతర ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మొత్తం మీద ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

## బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సత్కారం.



**బోగోలు మేజర్ న్యూస్:**-బిట్రగుంట వాకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండలంలో పదవ తరగతి ఫలితాలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ శ్రేణిలో నిలిచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఉపాధ్యాయులకు విద్యార్థుల తల్లిదండ్రులకు వాకర్ సభ్యులు చిరు సత్కారం నిర్వహించారు. విద్యార్థులు చదువు పట్ల కనుపర్చిన ప్రతిభకు గాను వారికి ప్రోత్సాహకంగా వాకర్ సభ్యులు మెమొంటోలు, మెడల్స్,జిప్ ఫైల్స్ అందజేసినట్లు వాకర్ సభ్యులు తెలిపారు. మండలంలోని ఎం,కే,ఎస్ స్కూల్ విద్యాసంస్థలు, ఎస్,ఆర్,కే విద్యాసంస్థల విద్యార్థులు మండలంలో ఈ ఏడాది పదవ తరగతి ఫలితాలలో ప్రతిభ కనబరచినందుకు వారికి చిరు సత్కారం అందించినట్లు తెలిపారు. విద్యార్థులకు బిట్రగుంట వాసి నాయడుపేట లో విధులు నిర్వర్తిస్తున్న ఫైర్ ఆఫీసర్ దార రమణయ్య విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అధ్యక్షుడు స్వర్జన్ రాజ్, జిలానీ భాష,నూకసాని శ్రీనివాసులు, కుందుర్తి శ్రీనివాసులు, డాక్టర్ చంద్రశేఖర్, జీవన్, ఏనుగుల విజయ ప్రతాప్ రెడ్డి, సత్యం, కుందుర్తి బాబ్జి, ఎంకేఎస్ స్కూల్ అధినేత సాధనాల మనోహర్ నాయుడు, ఎస్ ఆర్ కె స్కూల్ అధినేత జి శ్రీ హరి బాబు వాకర్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎన్నికలకు సర్వం సిద్ధం - తహసిల్దార్ రవికుమార్



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** నేడు జరగనున్న ఎన్నికల సందర్భంగా అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు ఏఎస్ పేట తహసిల్దార్ రవికుమార్ తెలిపారు మండలంలో మొత్తం 27,643 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారుమొత్తం 38 పోలింగ్ కేంద్రాలు ద్వారా ఓటు హక్కువినియోగించుకోనున్నట్లు తెలిపారు పోలింగ్ కేంద్రాల వద్ద ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా షామియానాలు ఏర్పాటు భారీ కేట్లుఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు అలాగే ఇప్పటికే ఫ్యాన్లు లైట్లు మరుగుదొడ్లు తాగునీటి సౌకర్యం ప్రత్యేకంగా వైద్య శిబిరం తదితర సౌకర్యాలు పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసినట్లు తెలిపారు అలాగే పోలింగ్ కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని పేర్కొన్నారు మండలంలో సమస్యాత్మక గ్రామాలను గుర్తించడం జరిగిందని ఆయా గ్రామాల్లో ప్రత్యేక పోలీస్ బలగాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు పోలింగ్ ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు పోలింగ్ కేంద్రాల వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు ఓటర్ స్లిప్పులు మిగిలిన వారికి కేంద్రాల వద్ద ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు ప్రజలు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు

## రికార్డు స్థాయిలో పొగాకు ధరలు

### డీసీపల్లిలో రూ. 92 కోట్ల పొగాకు కొనుగోళ్లు



**మర్రిపాడు మేజర్ న్యూస్:** ప్రస్తుత ఏడాది పొగాకు ధరలు రికార్డును సృష్టించాయి. ఎన్నడూ లేని విధంగా ధరలు ఆకాశాన్ని అంటడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆరుగాలం అష్ట కష్టాలు పడి పండించిన పంటకు గిట్టుబాటు ధర లభిస్తుండడంతో రైతుల్లో ఆనందం నెలకొంది. కిలో గరిష్ట పొగాకు ధర 300 రూపాయలు పలికి క్వింటాలుకు 30000 రూపాయలు లభిస్తుండడంతో రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ ఏడాది వర్షపాతం తక్కువగా నమోదు కావడంతో గణనీయంగా నాణ్యత తగ్గుముఖం పట్టింది. దీంతో నాణ్యత లేని పొగాకు మాత్రం ధరలు అంతంతమాత్రంగానే పలుకుతున్నాయి. ఏది ఏమైనాప్పటికీ సరాసరి ధర మాత్రం 250 రూపాయలకు మించి తగ్గకపోతుండడంతో రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. నాణ్యత గల పొగాకు మాత్రం గరిష్టంగా 30 వేల రూపాయలు నమోదు అవుతుంది. గత కొన్నేళ్లుగా నష్టాలను చవిచూచిన రైతులకు ఈ ఏడాది ఊరట ఇచ్చింది. ప్రస్తుత ఏడాది వేలంలో పలు కంపెనీలు పాల్గొని పోటాపోటీగా పొగాకు కొనుగోలు చేస్తున్నారు.

**రూ. 92 కోట్ల పొగాకు కొనుగోలు...**

జిల్లాలోని డిసిపల్లి పొగాకు వేలం కేంద్రంలో ఇప్పటివరకు 92 కోట్ల రూపాయల పొగాకు కొనుగోలు జరిగినట్లు వేలం నిర్వహణ అధికారి రాజశేఖర్ తెలిపారు. వేలం ప్రారంభించినప్పటి నుండి రైతులు 36,695 పొగాకు బేళ్లను తీసుకురాగా వాటిలో 30,331 పొగాకుబేళ్లను వ్యాపారస్తులు కొనుగోలు చేశారు. వివిధ కారణాలవల్ల 5717 బేళ్లు వెనిదిరిగాయి. వాటిలో నో సెల్- 19 01, నోబిడ్ -2756,ఆర్‌ఆర్- 11,ఆర్‌ఆర్ -2, సిఆర్ -10 47 గా పరిగణించబడ్డాయి. వేలంలో 30 కంపెనీల వ్యాపారస్తులు పాల్గొని రూ. 92,61,35,406 కోట్లను వెచ్చించి 38,33,391 లక్షల కేజీల పొగాకును కొనుగోలు చేశారు. కిలో గరిష్ట పొగాకు ధర 300 రూపాయలు పలుకుగా కనిష్టదర 205 పలికి సరాసరి మొత్తం మీద 241.60 రూపాయలుగా నమోదయింది.